1st Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU వెలుగు

RNI : APTEL / 2023 / 89152

ప్రతి వార్త వెలుగు వైపు  తెలుగు దినపత్రిక

Good for Health  Best for Readers  THE POWER OF RK PEN


సంపుటి : 2 సంచిక : 311 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ శుక్రవారం 07 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 311 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Friday 07 November 2025 PAGES : 8 PRICE : 3/-

# చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు

**సదస్సుకు హాజరైన మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు**

**ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలన్న ముఖ్యమంత్రి**




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో డేటా ఆధారిత పాలనపై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు మంత్రులు, కార్యదర్శులు, హెచ్ఓడీలు హాజరయ్యారు. జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు వీడియో కాన్ఫరెన్సు ద్వారా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని సూచించారు. కూటమి ప్రభుత్వ లక్ష్యం కూడా అదేనని ఆయన అన్నారు. అందుకు అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించినట్లు వెల్లడించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలన్నదే అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలని వ్యాఖ్యానించారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్థంగా ఆ విభాగాన్ని వినియోగించుకుందామని పిలుపునిచ్చారు. అంతా కలిసికట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను సాంకేతిక వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగినట్లు వెల్లడించారు. రాష్ట్రస్థాయి నుంచి -మిగతా 2లో

## గీత దాటితే కఠిన చర్యలు తప్పవు

**15లోపు నియోజకవర్గ స్థాయి వరకు కమిటీల ఏర్పాటు పూర్తిచేయాలి**

**పార్టీ నాయకులతో పల్లా శ్రీనివాసరావు టెలికాన్ఫరెన్స్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

కొందరు నాయకుల వ్యవహార శైలితో తెదేపాకు చెడ్డపేరు వస్తోందని.. ఇక నుంచి ఇలాంటి చర్యల్ని ఉపేక్షించబోమని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. గీత దాటితే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 15వ తేదీ లోపు గ్రామ స్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు అన్ని పార్టీ కమిటీల ఏర్పాటు పూర్తి చేయాలని ఆదేశించారు. లేని పక్షంలో పార్టీ అధినేత ఎదుట హాజరుకావాల్సి -మిగతా 2లో

## ఇక వారంతా ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే: ట్రంప్ వ్యాఖ్యలు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 06)**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సవాలు చేసి మరీ 34 ఏళ్ల భారత సంతతి యువకుడు జోహ్రాన్ మమ్దానీ న్యూయార్క్ మేయర్‌గా విజయం సాధించారు. దీనిపై ట్రంప్ స్పందించారు. విజయం అనంతరం మమ్దానీ ఇచ్చిన ప్రసంగం ఆవేశపూరితంగా ఉందని వ్యాఖ్యానించారు. ఈ కొత్త మేయర్ కమ్యూనిస్ట్ భావజాలం కలిగిన వ్యక్తి అని మరోసారి -మిగతా 2లో

## దిల్లీ పర్యటనలో ఏపీ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 06)**

సైన్స్ ఎక్స్‌పోజర్ టూర్‌లో భాగంగా ఏపీలోని ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 52 మంది విద్యార్థులు దిల్లీలో పర్యటిస్తున్నారు. ఈ కార్యక్రమం కోసం జిల్లాకు ఇద్దరు చొప్పున 52 మంది విద్యార్థులను అధికారులు ఎంపిక చేశారు. సమగ్ర శిక్ష అభియాన్, ఏపీ సైన్స్ సిటీ విభాగాల ఆధ్వర్యంలో విద్యార్థులు దిల్లీ వెళ్లారు. తొలి రోజు ఘజియాబాద్‌లోని క్రైట్ ఇంజినీరింగ్ కాలేజీలో రాకెట్ పరిజ్ఞానంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. రాకెట్ పనితీరు, తయారీ తదితర విషయాలను నేర్చుకునేందుకు ఉన్న అంశాలపై




విద్యార్థులకు క్రైట్ ఇంజినీరింగ్ కాలేజీ అధ్యాపకులు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. సాయంత్రం 5 గంటలకు పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడుతో ఈ విద్యార్థులు భేటీ కానున్నారు. మరుసటి రోజు శుక్రవారం దిల్లీలోని రష్యన్ కల్చర్ సెంటర్‌కు వెళ్లనున్నారు. అక్కడ భారత్-రష్యా స్పేస్ సంబంధాలు, స్పుత్నిక్ తయారీ వంటి అంశాలను రష్యా అధికారులు విద్యార్థులకు వివరిస్తారు. శనివారం జాతీయ సైన్స్ మ్యూజియం, రాకెట్ వర్క్‌షాప్, మోడల్ రాకెట్ తయారీ, నెహ్రూ ప్లానిటోరియం, ప్రధాని సంగ్రహాలయాన్ని సందర్శించనున్నారు.

## ఈ నెల నుంచి తగ్గనున్న విద్యుత్తు బిల్లులు



చౌడువాడ విద్యుత్తు ఉప కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మంత్రి రవికుమార్ చిత్రంలో ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే సత్యనారాయణమూర్తి తదితరులు

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

విద్యుత్తు వినియోగదారులకు ఈ నెల నుంచి బిల్లులు తగ్గేలా చర్యలు తీసుకుంటున్నామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో బిల్లుల్లో ఎఫ్‌పీపీపీ ఛార్జీలు 40 పైసలు అధికంగా వసూలు చేసి పేదలను ఇబ్బంది పెట్టారని గుర్తుచేశారు. వాటిని నవంబరు నుంచి 13 పైసల వరకు తగ్గిస్తుండటంతో వినియోగదారులకు ఆర్థికంగా మేలు చేకూరుతుందని వెల్లడించారు. అనకాపల్లి జిల్లా మాడుగుల నియోజకవర్గం చౌడువాడ, కింతలిలో బుధవారం నూతనంగా నిర్మించిన విద్యుత్తు ఉపకేంద్రాలను ప్రారంభించి, మాట్లాడారు. రాష్ట్రంలోని 11 జిల్లాల్లో రూ.250 కోట్లతో -మిగతా 2లో

## పత్తి రైతులను ఆదుకోండి.. కేంద్ర మంత్రికి అచ్చెన్నాయుడు లేఖ

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**



పత్తి రైతుల సమస్యలపై కేంద్ర మంత్రి గిరిరాజ్‌సింగ్‌కు ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు లేఖ రాశారు. మొంథా తుపాను ప్రభావంతో పత్తి పంట తీవ్రంగా దెబ్బతిందని, రైతులను ఆదుకోవడంలో కేంద్రం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. 18శాతం వరకు తేమ ఉన్న పత్తిని అనుపాత తగ్గింపులతో కొనాలన్నారు. తడిసిన, రంగుమారిన పత్తిని తగిన ధరకు కొనాలని కోరారు. గుంటూరులో ప్రత్యేక సిబ్బందిని నియమించాలన్నారు. రైతులు సమీప మిల్లుల్లో అమ్ముకునేలా మ్యాపింగ్ చేయాలి విజ్ఞప్తి చేశారు.

## రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తిచేయడమే లక్ష్యం: మంత్రి నిమ్మల



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

గత ఐదేళ్ల వైకాపా పాలనలో ప్రాజెక్టుల కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. సచివాలయంలో ఉత్తరాంధ్ర ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఆయన ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రాజెక్టుల విషయంలో మాజీ సీఎం జగన్‌పై విమర్శలు గుప్పించారు. చంద్రబాబు చేపట్టిన ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులను కూడా జగన్ ఆపేశారని మండిపడ్డారు. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి -మిగతా 2లో

## ఏడాదిన్నరలోనే గంజాయి రహిత రాష్ట్రంగా మార్చాం హోంమంత్రి అనిత




**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

ఏపీలో ఈగల్ వ్యవస్థను స్థాపించాక ఏడాదిన్నరలో జీరో గంజాయిగా మార్చామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. 'డ్రగ్స్ వద్దు బ్రో' అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళ్తున్నట్లు చెప్పారు. గతంలో గంజాయికి బానిసగా మారిన పిల్లలను చూసి తల్లిదండ్రులు తల్లడిల్లిపోయారన్నారు. యువత భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే ఈగల్ వ్యవస్థను తీసుకొచ్చినట్లు వివరించారు. "డ్రగ్స్ వల్ల వచ్చే అనర్థాలు, కేసుల్లో ఇరుక్కుంటే వచ్చే నష్టాలేంటో అవగాహన కల్పిస్తున్నాం. యువత భవిష్యత్తుపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు. డ్రగ్స్ దందా చేసిన వాళ్లకు ఆయన ఒత్తాసు పలుకుతున్నారా? మాదకద్రవ కేసులో అడ్డంగా దొరికిన కొండారెడ్డి నేతృత్వంలో జగన్ శిక్షణ కార్యక్రమాలా? అతడిని పార్టీ నుంచి సస్పెండ్ చేయకుండా విద్యార్థులతో సమావేశాలా? 2019-24 మధ్య దేశంలో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలో ఉన్నాయని చెప్పుకొనే పరిస్థితి. అన్నపూర్ణ ఆంధ్రప్రదేశ్‌గా ఉన్న రాష్ట్రాన్ని గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌ది. స్కూల్ పిల్లల బ్యాగ్‌ల్లోకి కూడా దాన్ని చేర్చిన ఘనత ఆయనది. డ్రగ్స్, గంజాయిపై వైకాపా హయాంలో ఒక్క సమీక్ష అయినా చేశారా? కానీ సీఎం చంద్రబాబు దీని నిర్మూలనకు ఆరుగురు మంత్రులతో ఒక సబ్ కమిటీని ఏర్పాటు చేశారు" అని అనిత తెలిపారు.



## జగన్ తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు: మంత్రి సంధ్యారాణి

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

రాష్ట్రానికి దాదాపు రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల సాధనే లక్ష్యంగా భాగస్వామ్య సదస్సు నిర్వహిస్తున్నట్లు మంత్రి సంధ్యారాణి తెలిపారు. ఈ నెల 14, 15 తేదీల్లో విశాఖ సదస్సు వల్ల ఉత్తరాంధ్రకు ఎంతో మేలు జరుగుతుందని చెప్పారు. రాష్ట్రానికి, ప్రజలకు మేలు జరుగుతుంటే -మిగతా 2లో

## 8న రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి .. ముఖ్యఅతిథిగా మంత్రి నారా లోకేశ్

**అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవం**

**ప్రభుత్వ నిర్ణయాన్ని వెల్లడించిన బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**సామాజిక సంస్కర్తగా కనకదాసు సేవలకు గుర్తింపుగా నిర్ణయం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 06)**

భక్త కనకదాస జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించింది. ఈ నెల 8వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ వేడుకలను ఘనంగా జరపాలని నిర్ణయించినట్లు బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసిందని ఆమె వెల్లడించారు. రాష్ట్ర స్థాయి ప్రధాన ఉత్సవాన్ని అనంతపురం జిల్లా కల్యాణదుర్గంలో నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. కేవలం ఒకచోటే కాకుండా, అన్ని జిల్లాల్లోనూ భక్త కనకదాస జయంతిని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో స్పష్టం చేసినట్లు సవిత వివరించారు. భక్త కనకదాస ఒక సామాజిక తత్వవేత్తగా, స్వరకర్తగా తన రచనలు, కీర్తనల ద్వారా సమాజంలో నెలకొన్న అసమానతలు, కుల వ్యవస్థపై ప్రజల్లో చైతన్యం రగిలించారని కొనియాడారు. -మిగతా 2లో

## 13న యూనిట్ మార్చ్ జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 6)

దేశ ఐక్యత దినోత్సవం సందర్భంగా ఈ నెల 13వ తేదీన యూనిట్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో రూపొందించిన గోడపత్రాలను కలెక్టర్ గురువారం స్థానిక కలెక్టరేట్లో విడుదల చేశారు. దేశ సమైక్యత భావంతో నేటి యువత ముందుకు సాగాలని కలెక్టర్ కోరారు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో యువతతో ర్యాలీ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. యువతను చైతన్యపరిచి దేశ సమైక్యతను చాటి చెప్పాలన్నారు. యువతను సమీకరించాలని సూచించారు. బాపట్ల జిల్లాలో ఈ కార్యక్రమాన్ని జయప్రదంగా నిర్వహించేలా అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జున్ రావు, నెహ్రూ యువ కేంద్రం ఉప సంచాలకురాలు కిరణ్మయి, ఐటీసీ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు స్వాగతం పలికిన ఎంపీ మాగుంట, చైర్మన్ దామచర్ల సత్య, ఎమ్మెల్యే బి ఎన్ విజయ్ కుమార్





(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 6)

కావలి వెళుతున్న రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఏపి మారటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల



సత్యనారాయణ(సత్య), సంతనూతలపాడు ఎమ్మెల్యే బి ఎన్ విజయకుమార్ ఘన స్వాగతం పలికారు. టంగుటూరు టోల్ ప్లాజాకు చేరుకున్న మంత్రి నారా లోకేష్‌కు ఎంపి మాగుంట, దామచర్ల సత్య పుష్పగుచ్చాలు అందజేశారు. వీరితో పాటు మంత్రి నారా లోకేష్‌ను కొండపి నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు కలసి పూలమాలలు, పుష్పగుచ్చాలు అందజేశారు.

## ప్రమాణ స్వీకారానికి ఆహ్వానం



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 6)

యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసి ఈ నెల 9వ తేదీ ఆదివారం తమ ప్రమాణ స్వీకారం సందర్భంగా జరిగే ప్రమాణ స్వీకార మహెూత్సవానికి విచ్చేసి ఆశీర్వదించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, ఐటి.డి.పి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నక్కా శ్రీను గురువారం ఓ ప్రకటనలో కోరారు. ఆయనతో పాటు టిడిపి నాయకులు తోకల ఎల్లయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### మొదటి పేజీ తరువాయి

## ఇక వారంతా ఫ్లోరిడాకు పారిపోవాల్సిందే: ట్రంప్ వ్యాఖ్యలు

విమర్శించిన ఆయన.. న్యూయార్క్ నగరం కమ్యూనిస్ట్ క్యూబా, సోషలిస్ట్ వెనెజువెలా వలే మారుతుందని విమర్శలు గుప్పించారు. ఈ నగర ప్రజలు ఫ్లోరిడాకు పారిపోవాల్సి వస్తుందని హెచ్చరించారు. "నవంబర్ 5, 2024న ఏర్పడిన ప్రభుత్వం (అధ్యక్షుడిగా తన విజయాన్ని ఉద్దేశించి) సార్వభౌమత్వాన్ని పునరుద్ధరించింది. ముందురోజు రాత్రి న్యూయార్క్‌లో ఆ సార్వభౌమత్వాన్ని కొద్దిమేర కోల్పోయాం. అయితే మేం దానిని జాగ్రత్తగా చూసుకుంటాం" అని ఫ్లోరిడా రాష్ట్రంలోని మయామి నగరంలో అమెరికా బిజినెస్ ఫోరంలో ట్రంప్ మాట్లాడారు. ఇదిలాఉంటే.. మమ్దానీ విజయంలో అత్యంత కీలకమైన హామీ ఉచిత సిటీబస్సు ప్రయాణాలు. దీంతోపాటు నగరంలో అద్దెలను స్థిరీకరిస్తానని, యూనివర్సల్ ఛైల్డ్ స్కీమ్ అమలు, 2030 నాటికి కనీస వేతనాల పెంపు, కార్పొరేట్లు, సంపన్నులపై పన్ను పెంచి చిరుజీవుల జీవన వ్యయాలను తగ్గిస్తానని ప్రచారంలో పేర్కొని ఓటర్లను ఆకర్షించిన సంగతి తెలిసిందే. వీటిని ఉద్దేశించి ట్రంప్ మాట్లాడారు. "డెమోక్రాట్లు అమెరికాకు ఏం చేయాలని అనుకుంటున్నారో మీరు చూడాలనుకుంటే.. న్యూయార్క్ ఎన్నికల ఫలితాన్ని గమనించండి. అక్కడ ఆ పార్టీ కమ్యూనిస్ట్‌ను మేయర్‌గా ఎంచుకుంది. ఇక్కడి కమ్యూనిజం ప్రభావంతో పారిపోయే వారికి మయామి ఒక ఆశ్రయ స్థానంగా మారనుంది" అని వ్యాఖ్యలు చేశారు. కాగా.. అమెరికా అధ్యక్షుడిగా రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత జరిగిన తొలి ఎన్నికల్లోనే ట్రంప్‌నకు ప్రతికూల ఫలితాలు వచ్చాయి. ఆయన పార్టీకి చెందిన అభ్యర్థులను పలు రాష్ట్రాల ప్రజలు తిరస్కరించారు. ఇటీవల వర్జీనియా, న్యూజెర్సీల్లో నిర్వహించిన పోల్‌లోనూ దేశంలో నెలకొన్న తాజా పరిణామాలపై ప్రతి 10 మందిలో ఆరుగురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తేలింది. కేవలం మూడులో ఒకవంతు మాత్రమే ప్రస్తుత పాలనపై సంతృప్తిగా ఉన్నామని చెప్పారు. ఈ ఎన్నికల ఫలితాలపై 'బిగ్ బ్యూటిఫుల్' బడ్జెట్ బిల్లు సహా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల తొలగింపు వంటి ట్రంప్ ప్రభుత్వ విధానాలు ప్రభావం చూపాయనే వాదన వినిపిస్తోంది.

## రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తిచేయడమే లక్ష్యం: మంత్రి నిమ్మల

వచ్చాక నీటిపారుదల ప్రాజెక్టులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నాం. సీఎం చంద్రబాబు ఆదేశాలతో రెండేళ్లలో కీలక ప్రాజెక్టులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఉత్తరాంధ్ర ప్రజల రుణం తీర్చుకునేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది" అని మంత్రి నిమ్మల అన్నారు.

### చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో

## డేటా ఆధారిత పాలనపై సదస్సు

క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామని అన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందని ముఖ్యమంత్రి అన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్థంగా వనరులను వినియోగించగలుగుతున్నామని అన్నారు. గత ప్రభుత్వ చేసిన విధ్వంసాన్ని చక్కదిద్దుతూ ఉన్న సమస్యల్ని ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని అన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. నెలలవారీ, త్రైమాసిక లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందని అన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్‌ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామని వెల్లడించారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు.

## ఈ నెల నుంచి తగ్గనున్న విద్యుత్తు బిల్లులు

69 విద్యుత్తు ఉపకేంద్రాలు నిర్మిస్తున్నామని చెప్పారు. 20 వేల ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల ఇళ్లపై సౌరవిద్యుత్తు యూనిట్లు ఉచితంగా ఏర్పాటుచేస్తామని ప్రకటించారు. విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన ఇద్దరి కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున చెక్కులు పంపిణీ చేశారు.

## జగన్ తీరు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు మంత్రి సంధ్యారాణి

కుట్రలతో అడ్డుకోవాలని చూస్తారా? అని ప్రశ్నించారు. గురువారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. 'రైతు పరామర్శ' పేరుతో జగన్ విన్యాసాలను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మాట్లాడేటప్పుడు వాస్తవ పరిస్థితులపై అవగాహన పెంచుకుంటే మంచిదని హితవు పలికారు.

## 8న రాష్ట్ర పండుగగా భక్త కనకదాస జయంతి .. ముఖ్యఅతిధిగా మంత్రి నారా లోకేశ్

సామాజిక రుగ్మతల నిర్మూలనకు ఆయన చేసిన సేవలు ఎంతో ప్రశంసనీయమని అన్నారు. అటువంటి మహనీయుడి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. గతేడాది కూడా అనంతపురంలో భక్త కనకదాస రాష్ట్ర స్థాయి జయంతిని నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా మంత్రి గుర్తుచేశారు.

## గీత దాటితే కఠిన చర్యలు తప్పవు

ఉంటుందని తెలిపారు. తెదేపా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు, నేతలతో పల్లా శ్రీనివాసరావు బుధవారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇక నుంచి ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయిలో వినతుల స్వీకరణ, అనంతరం స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. "మంగళవారం మంత్రి లోకేశ్ నిర్వహించిన ప్రజాదర్బారుకు 4వేల మందికి పైగా వచ్చారు. క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం అయితే ప్రజలు ఇంతదూరం ఎందుకు వస్తారు? ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లడం పార్టీ నాయకుల బాధ్యత. శ్రేణుల్ని సమన్వయం చేసుకోవాలి" అని తెలిపారు. కూటమి నేతల మధ్య విభేదాలు సృష్టించేందుకు వైకాపా ప్రయత్నిస్తోందని.. అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాస్తవాల్ని ప్రజలకు తెలియజేయాలి అని పల్లా శ్రీనివాసరావు సూచించారు.

# ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు బీర్సా ముండా





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో గురువారం బీర్సా ముండా భారత స్వాతంత్ర్య సమరయోధులలో ఒకరు. ఆయన ముఖ్యంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డివిఆర్ మూర్తి కొనియాడారు. ఈరోజు నిర్వహించిన జయంతి వేడుకలను విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమ్మని నిర్వహించటం జరిగింది. బీర్సా ముండా స్వస్థలం ఉలిహతు గ్రామం, రాంచీ జిల్లా (ప్రస్తుత జార్ఖండ్‌లో) చిన్ననాటి నుండి ఆయనలో నాయకత్వ లక్షణాలు కనిపించేవి. విద్య కోసం చాయిబాసా మిషన్ పాఠశాలలో చదివారు. అక్కడ బ్రిటిష్ మిషనరీల ప్రభావం వల్ల క్రైస్తవ మతం గురించి తెలుసుకున్నారు, కానీ తర్వాత తన సంప్రదాయ ఆదివాసీ సంస్కృతిని కాపాడాలని నిర్ణయించుకున్నారు. ముగింపు ఉపన్యాసం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ , డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులు మరియు జమీందారులు ఆదివాసీల భూములను లాక్కోవడంతో, బీర్సా ముండా వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేపట్టారు. "ఉల్గులాన్' అని పిలవబడుతుంది, దీని అర్థం "మహా తుఫాన్". ఆదివాసీల భూములను తిరిగి పొందడం. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేయడం. "బీర్సా రాజ్" అనే స్వతంత్ర ఆదివాసీ రాజ్యాన్ని స్థాపించడం. మతపరమైన ఆలోచనలు: బీర్సా ముండా ఆదివాసీ ప్రజలలో ఆధ్యాత్మిక నాయకుడిగా మారారు. ఆయన "బీర్సా దేవ్"గా పూజించబడ్డారు. ఆయన ప్రజలకు మద్యపానం, మూఢనమ్మకాలు వదిలేయమని, సత్యం, సమానత్వం పాటించమని ఉపదేశించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ రాజమోహన్ ప్రొఫెసర్ సోమశేఖర్ , అధ్యాపకులు పాల్గొన్నారు.

**అరెస్టు, మరణం :** బ్రిటిష్ వారు ఆయనను పట్టుకొని 1900 జూన్ 9న జైలులో చంపేశారు (అధికారికంగా "జైలులో అనారోగ్యంతో మరణించారని" చెప్పారు). ఆ సమయంలో ఆయన వయసు కేవలం 25 సంవత్సరాలు మాత్రమే. బీర్సా ముండా జార్ఖండ్‌లో అత్యంత గౌరవనీయ నాయకుడు. ఆయన స్మరణార్థం జార్ఖండ్ రాష్ట్రం ఏర్పడిన తేదీ కూడా నవంబర్ 15, 2000, అదే ఆయన జన్మదినం. రాంచీ లోని "బీర్సా ముండా విమానాశ్రయం", బీర్సా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆయన పేరుతో ఉన్నాయి. భారత ప్రభుత్వం ఆయన స్మారకార్థం పోస్టల్ స్టాంప్ కూడా విడుదల చేసింది. ఈరోజు ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో బీర్సా ముండా ఒక ఆదివాసీ వీరుడు, సామాజిక సంస్కర్త, మరియు స్వాతంత్ర్య సమరయోధుడు. ఆయన పోరాటం భారత స్వాతంత్ర్య చరిత్రలో ఆదివాసీ ఉద్యమాలకు శాశ్వత ప్రేరణగా నిలిచింది. అని విశ్వవిద్యాలయ ఒప్పుకులపతి ఆచార్య డివిఆర్ మూర్తి పేర్కొన్నారు ఈ సమావేశానికి విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మల మణి అధ్యక్షత వహించారు. ఆయన ముఖ్యంగా ఆదివాసీల హక్కుల కోసం పోరాడిన మహానాయకుడు అని విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య డివిఆర్ మూర్తి కొనియాడారు. జయంతి వేడుకలను విశ్వవిద్యాలయ కళాశాల ప్రిన్సిపల్ నిర్మలమ్మ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ సీనియర్ ప్రొఫెసర్ రాజమోహన్ ప్రొఫెసర్ సోమశేఖర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా దృష్టి సారించాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

లోప రహిత ఓటర్ల జాబితా రూపకల్పనే లక్ష్యంగా ఇప్పటి నుంచే దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. ఈ దిశగా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఈఆర్వోలను ఆదేశించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్) నిర్వహణపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా నుంచి కలెక్టర్ తో పాటు డీఆర్వో .బి.చిన ఓబులేసు, ఈఆర్వోలు, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు. ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను సీఈవో వివేక్ యాదవ్ ఈ సందర్భంగా వివరించారు. అనంతరం అధికారులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమీక్షించారు. ప్రతిరోజు రెండు నియోజకవర్గాల ఈఆర్వోలు, ఏఈఆర్వోలతో చర్చించి ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా, లోప రహితంగా సాగేలా చూడాలని డిఆర్వో ను కలెక్టర్ ఆదేశించారు. ఏఈఆర్ఓ లు కూడా బిఎల్వోలు, సూపరింటెండెంట్లతో ఇదే మాదిరిగా సమావేశాన్ని నిర్వహించి ఈ ప్రక్రియ వేగంగా జరిగేలా చూడాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఈ మొత్తం ప్రక్రియకు ఒక ప్రణాళికను రూపొందించాలని డిఆర్ఓ కు చెప్పారు. ఈ సమావేశంలో వివిధ నియోజకవర్గాలకు ఈఆర్వోలుగా ఉన్న ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు మాధురి, కుమార్, జాన్సన్, సత్యనారాయణ, పలువురు ఏఈఆర్వోలు పాల్గొన్నారు.



షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు — తెలుగు దినపత్రిక
ప్రకాశం



## నేడు మంత్రి నిమ్మల వెలుగొండకు రాక

### ప్రాజెక్టు పనుల పరిశీలన అధికారులతో సమీక్ష

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 6)**

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు నేడు వెలుగొండ ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఈ మేరకు ఆయన పర్యటన పరారైంది. షెడ్యూల్ ప్రకారం మంత్రి నిమ్మల గురువారం సాయంత్రం విజయవాడ నుంచి బయలుదేరి రాత్రికి దోర్నాలకి చేరుకొని వెలుగొండ అతిథి గృహంలో బస చేస్తారు. నేడు ఉదయం 7 గంటలకు కొత్తూరు వద్ద తీగలేరు వాగును మరియు తెన్నల్ ను పరిశీలిస్తారు. ఆ తరువాత ప్రాజెక్ట్ పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహిస్తారు.

# రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు యూనిఫార్మ్

### మెరుగైన విద్య వ్యవస్థ స్థాపనకు మంత్రి లోకేష్ కృషి
### మరో 450 మంది విద్యార్థులకు ఉచితంగా సైకిళ్ల అందజేత
### రూ.4.75 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు శంకుస్థాపన
### 90 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ
### ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 6)**

రాష్ట్ర చరిత్రలో రాజకీయ రంగులతో సంబంధం లేకుండా పాఠశాల విద్యార్థులకు నాణ్యమైన యూనిఫార్మ్, బెల్ట్, బ్యాగ్ అందించామని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో మెరుగైన విద్య వ్యవస్థను నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని తెలిపారు. గురువారం నాడు అద్దంకి నియోజకవర్గంలోని బల్లికురవ మండలం కొప్పెరపాడు జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులకు 430 సైకిళ్లను ఉచితంగా మంత్రి గొట్టిపాటి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పాటు నెడ్ క్యాప్ సంస్థల సీఎస్ఆర్ నిధులతో విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను అందించామని అన్నారు. వీటితో పాటు మరో 9 మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేసినట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోటీతత్వం పెరగాలని మంత్రి విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులు కష్టపడి చదివిస్తున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య అందించేందుకు మెగా డీఎస్సీ ద్వారా 16,300 కు పైగా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేశామని పేర్కొన్నారు. కార్యక్రమం అనంతరం 90 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులు, ఎల్వోసీలను అందజేశారు. రూ.4.75 కోట్లతో బీటీ రోడ్డు బల్లికురవ మండలం కొత్తూరు గ్రామంలో మంత్రి గొట్టిపాటి రవి కుమార్ బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. రూ.4.75 కోట్ల వ్యయంతో కొప్పెరపాడు – జమ్మలమడక గ్రామాల మధ్య నిర్మించనున్న ఈ బీటీ రోడ్డు పూర్తయితే స్థానిక ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నట్లు మంత్రి గొట్టిపాటి తెలిపారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో బీటీ రోడ్ల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కోరిన వెంటనే మంజూరు చేశారని గుర్తు చేశారు. అనంతరం కొత్తూరులో వ్యవసాయ సహకార పరపతి సంఘం గోడౌన్‌లో ఎరువుల నిల్వలను మంత్రి గొట్టిపాటి స్వయంగా పరిశీలించారు. అనంతరం రైతులతో మాట్లాడి వారికి అవసరమైన ఎరువులు సమయానికి అందేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు ఇబ్బందులు పడకుండా సమయానికి ఎరువులు, విత్తనాలు అందేలా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వానికి ప్రాధాన్యమని ఆయన స్పష్టం చేశారు.





# లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి

### పౌరులకు సుపరిపాలన అందించాలి
### ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**





దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. గురువారం అమరావతి సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన డేటా ఆధారిత పాలన పై సదస్సు జరిగింది. ఈ సదస్సుకు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కార్యదర్శులు, హెచ్ఓడీలు పాల్గొన్నారు. ఈ డేటా ఆధారిత సదస్సుకు ఒంగోలు కలెక్టరేట్ నుంచి వర్చువల్‌గా జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. డేటా ఆధారిత పాలనపై సదస్సును ఉద్దేశించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ, దీర్ఘకాలిక, మధ్యకాలిక, స్వల్పకాలిక లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించుకుని పౌరులకు సుపరిపాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. దానికి అనుగుణంగానే విజన్ ప్రణాళికలను రూపొందించడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడంలో అధికారులు, ప్రజాప్రతినిధుల ప్రాధాన్యత కావాలన్నారు. గ్రామ సచివాలయాన్ని విజన్ యూనిట్‌గా మార్చుకుని సమర్ధంగా ఆ విభాగాన్ని వినియోగించుకోవడం జరుగుతుందన్నారు. అంతా కలిసి కట్టుగా పనిచేసి ఇటీవల వచ్చిన తుఫాన్‌ను టెక్నాలజీ వినియోగంతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని బాగా తగ్గించగలిగామన్నారు. రాష్ట్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకూ ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేసి ప్రాణ, ఆస్తి నష్టాన్ని నివారించగలిగామన్నారు. డేటా ఆధారిత పాలన అనేది ఇప్పుడు అత్యంత కీలకమైన అంశంగా మారిందన్నారు. క్వాంటం కంప్యూటర్‌ను వచ్చే జనవరి నుంచే అమరావతిలో ప్రారంభించబోతున్నామని తెలిపారు. సీఎఫ్ఎంఎస్ వ్యవస్థ ద్వారా సమర్ధంగా వనరుల్ని వినియోగించ గలుగుతున్నామన్నారు. 2047 విజన్ డాక్యుమెంట్ లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. నెలవారీ, త్రైమాసిక లక్ష్యాలను నిర్దేశించుకుని ఫలితాలను సాధించాలని సూచించారు. నిర్దిష్ట ప్రమాణాలకు అనుగుణంగానే ప్రభుత్వం పౌరసేవలు అందించాల్సి ఉందన్నారు. ప్రతీ నియోజకవర్గానికీ ఓ సీనియర్ అధికారి నేతృత్వంలో టాస్క్ ఫోర్సు ఏర్పాటు చేసి విజన్ ప్లాన్ అమలు చేస్తామన్నారు. ఆర్టీజీఎస్ ద్వారా సేకరించిన సమాచారాన్ని విశ్లేషించి ఆయా శాఖలకు అప్పగించడం జరుగుతుందన్నారు. దానికి అనుగుణంగానే నిర్ణయాలు వేగంగా తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ప్రస్తుతం రియల్ టైమ్ గవర్నెన్స్ కాలం నడుస్తోందన్నారు. పీపుల్స్ పాజిటివ్ పర్సెప్షన్ కు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అవేర్ ద్వారా విస్తృతమైన డేటాను సమన్వయం చేసుకుని వేగంగా నిర్ణయాలు తీసుకోవాలని, డేటా లేక్ ద్వారా అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన సమాచారం ఒక్క చోటే క్రోడీకరించి నిర్ణయాలు తీసుకునే వెసులుబాటు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ డేటా ద్వారా రియల్ టైమ్‌లోనే అనలటిక్స్ చేసి వాటి ద్వారా తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. ప్రిడిక్టివ్ అనలటిక్స్‌కు కూడా టెక్నాలజీ ద్వారా సాధ్యం అవుతోందన్నారు. ప్రజల సంక్షేమం కోసం, పాలన కోసం భారీస్థాయిలో బడ్జెట్ వ్యయం చేస్తున్నాం. (తరువాయి 4లో...)

4

# కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలి

### కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చాలి
### మంత్రి నారా లోకేష్‌కు కందుకూరు జేఏసి వినతి పత్రం

**(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 6)**

కందుకూరును ప్రకాశం జిల్లాలో కలపాలని కావలి పర్యటనకు రోడ్డు మార్గాన వచ్చిన ఆంధ్రప్రదేశ్ మంత్రి, తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుకు కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం మొచర్ల వద్ద స్వాగతం పలికిన సందర్భంలో కందుకూరు జేఏసి నేతలు కలసి వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్యం అడ్డగోలుగా చేసిన జిల్లాల పునర్విభజన ను సరిచేసే కార్యక్రమం లో భాగంగా కొత్త జిల్లాల ఏర్పాటు, కొన్ని నియోజక వర్గాలను జిల్లాల నుండి మార్పులు చేయుటకు కూటమి ప్రభుత్యం చర్యలు తీసుకుంటున్న నేపద్యం లో కందుకూరు ప్రాంత ప్రజల ఆకాంక్షకు విరుద్ధంగా నెల్లూరు జిల్లాలో కలిపిన కందుకూరు నియోజక వర్గమును తిరిగి ప్రకాశం జిల్లా లో కలుపుటకు గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువగళం పాదయాత్ర కందుకూరు వచ్చిన సమయం లో నారా లోకేష్ హామీ ఇచ్చిన నేపధ్యంలో కందుకూరు ను ప్రకాశం జిల్లాలో కలుపుటకు నిర్ణయం అయిన నేపధ్యంలో కొన్ని ప్రసార మాధ్యమాల్లో నెల్లూరు జిల్లా నాయకులు కందుకూరు ను నెల్లూరు జిల్లాలో ఉంచే విధంగా ఒత్తిడి తెస్తున్నారు అని వార్తలు వస్తున్న నేపధ్యం లో ఈ ప్రాంత ప్రజల ఆకాంక్ష అయినటు వంటి కందుకూరు ను ప్రకాశం జిల్లా లో ఎటువంటి ఒత్తిడులకు తలొగ్గకుండా కలపాలని కందుకూరు జే ఏ సి నేతలు విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే అతిపెద్ద రెవిన్యూ డివిజన్ అయిన కందుకూరును నెల్లూరు జిల్లాలో కలిపి అతి చిన్న రెవిన్యూ డివిజన్ గా వైసీపీ ప్రభుత్వం మార్చిందని, దాని ఫలితంగా చాలా డివిజన్ ఆఫీసులు కావలికి వెళ్ళాయని, కోర్టులో కొంత భాగం సింగరాయకొండకు తరలిందని, వాటి ఫలితంగా జనాభా రాకపోకలు తగ్గి పలు రకాల వ్యాపారాలు దెబ్బతిన్నాయని, జిల్లా కేంద్రం 120 కిలోమీటర్ల దూరంలో ఉన్నందువల్ల ప్రజలు, ఉద్యోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారని తెలిపారు, మీరు యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నమ్మిన కందుకూరు ప్రజలు కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావు ను అత్యధిక మెజారిటీ తో గెలిపించారని కందుకూరును ప్రకాశం జిల్లాలో కలిపి వీలైనంతవరకు కందుకూరు డివిజన్‌ను పునరుద్ధరించాలని వినతి పత్రం లో జేఏసి నేతలు నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దివి శివరాం, జే ఏసి, తెదేపా, బీజేపీ, సిపిఐ, జనసేన పార్టీల నాయకులు బెజవాడ ప్రసాద్, పాలిటి కోటేశ్వరరావు, దామా మల్లేశ్వరరావు, ఘట్టమనేని హరిబాబు, చిలకపాటి మధుబాబు, గోకరాజు మదన్, చదలవాడ కొండయ్య, షేక్ రఫీ, గోచిపాతల మోషే, చుండూరి శ్రీను, కొత్తూరి సుధాకర్, రాఘవులు, ముప్వల భూషయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డితో గుంటక భేటీ

### కూటమి ప్రభుత్వానికి పరస్పరం సహకరించుకుందాం

**(షణ్ముఖ వెలుగు, హైదరాబాద్, నవంబర్ 6)**

మాజీ మంత్రి,జనసేన రాష్ట్ర నాయకుడు బాలినేని శ్రీనివాస్‌రెడ్డిని హైదరాబాదులోని వారి నివాసం నందు మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటక సుబ్బారెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి ఇరువురు నేతలు జిల్లా అభివృద్ధి కోసం చేపట్టవలసిన విధివిధానాలపై చర్చించినట్లు సమాచారం. ఈ ఏడాదిన్నర కాలంలో కూటమి ప్రభుత్వం పేదలకు అందించిన సంక్షేమం,అభివృద్ధి పథకాలపై ఇరువురి నేతలు కూలంకషంగా చర్చించారు. కూటమి ప్రభుత్వానికి పరస్పరం ఒకరికొకరు సహాయ, సహకారాలు అందించుకుంటూ అధినేతల లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయాలని గుంటకను బాలినేని కోరారు. ఈ భేటిలో గుంటక సుబ్బారెడ్డితో పాటు మద్దాలి కృష్ణ, (పోలో) పద్మాకర్, తదితరులు ఉన్నారు.





# అల్లూరులో ముగిసిన టీటీడీ ధార్మిక ఉపన్యాసాలు

## ఆధ్యాత్మిక ఉపన్యాసకులు ఎంవిఎస్ శాస్త్రిని ఘనంగా సన్మానించిన నిర్వాహకులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ప్రకాశం జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొత్తపట్నం మండలం అల్లూరులోని శ్రీ భ్రమరాంబా సమేత మల్లీశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 30వ తేదీన ప్రారంభమైన కార్తీక మాస ప్రవచన సప్తాహ కార్యక్రమాలు బుధవారం రాత్రితో వైభవంగా ముగిసాయి. భాగవత ప్రచార సేవా సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి వారం రోజులపాటు పలు ఆధ్యాత్మిక అంశాలతో పాటు భక్తి మార్గానికి సంబంధించిన పలు అంశాలపై భక్తులకు అవగాహన కల్పించారు. మల్లీశ్వర స్వామి ఆలయ ధర్మకర్తలు జెట్టి పట్టాభి రామిరెడ్డి, గౌరీకుమారి, జెట్టి హరిశ్చంద్రారెడ్డి, రమాదేవి తదితరులు ప్రవచన కర్త ఎం వి ఎస్ శాస్త్రిని ఘనంగా సన్మానించారు. అల్లూరులో వారం రోజులపాటు ఆధ్యాత్మిక అంశాలపై ప్రసంగించే అవకాశం తనకు కల్పించిన ఆలయ ధర్మకర్తలకు నిర్వాహకులకు తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉన్నతాధి కారులకు, ప్రకాశం జిల్లా శాఖ ప్రోగ్రామ్ అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ, విశ్వ కళా భారతి అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ, తదితరులకు ఎంవిఎస్ శాస్త్రి కృతజ్ఞతలు తెలిపారు.

# మంత్రి నారా లోకేష్‌తో కలిసి దివంగత మాలేపాటి సుబ్బానాయుడు

## చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే ఇంటూరి



(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 6)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆగ్రోస్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్‌గా సేవలందించిన దివంగత మాలేపాటి సుబ్బానాయుడు కుటుంబ సభ్యులను ఈరోజు ఉదయం రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. కావలి నియోజకవర్గంలోని దగదర్తి మండలంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్‌తో పాటు రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస యాదవ్, నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి యన్ఎండి ఫరూక్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, అలాగే జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. దివంగత మాలేపాటి సుబ్బానాయుడు సేవలను స్మరించుకుంటూ, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సుబ్బానాయుడుతో తనకు ఉన్న ఆప్యాయ అనుబంధాన్ని స్మరించుకున్నారు.

# రోడ్డు ప్రమాద బాధితులను మంత్రి లోకేష్ పరామర్శించి న్యాయం చేయాలి

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 6)

కావలి పర్యటనకు వెళ్తున్న విద్య, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ ను మోచర్ల వద్ద కలవడానికి వెళ్తూ రోడ్డు ప్రమాధానికి గురైన అలగాయపాలెం యస్సీ గ్రామస్తులను లోకేష్ పరామర్శించి న్యాయం చేయాలని 139బిసి కులాల జెఎసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. జనసమీకరణ బలప్రదర్శన కోసం రోజువారీ కూలీలైన అలగాయపాలెం యస్సీ కాలనీ గ్రామస్తులను డబ్బులిస్తామని ఆశ చూపి పదమూడు మందిని ఆటోలో తీసుకెళ్ళారు. తిరుగు ప్రయాణంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో పదకొండు మంది తీవ్రంగా గాయపడి ఒంగోలు రిమ్స్ లో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. దీనికి నారా లోకేష్ బాధ్యత వహించి తక్షణమే పరామర్శించి న్యాయం చేయాలి. లేని యెడల అలగాయపాలెం, కరేడు గ్రామస్థులమంతా తిరగబడి లోకేష్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తామని శ్రీనివాసులు హెచ్చరించారు.

# రాజకీయ రంగులు లేకుండా విద్యార్థులకు యూనిఫార్మ్







# కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం, అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్

(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 6)



కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం, అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. కలెక్టర్ కార్యాలయం వెనుక వైపు ప్రహరీ గోడ తక్షణమే నిర్మించాలని కలెక్టర్ చెప్పారు. సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణానికి ప్రతిపాదించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. అంతర్గత రహదారుల నిర్మాణం త్వరగా ప్రారంభించాలని ఆర్ అండ్ బి డిఈ అరుణకుమారి ని ఆదేశించారు. కార్యాలయం ప్రాంగణంలో ఏటీఎం యంత్రం ఏర్పాటు చేయాలని ఎల్డీఎం శివకృష్ణ కు సూచించారు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు, వివిధ ప్రాంతాల నుంచి కలెక్టరేట్ కు వచ్చే ప్రజల కొరకు అరకు కాఫీ సెంటర్ ఏర్పాటు చేయాలని మెప్మా పిడిని ఆదేశించారు. పోలీస్ కవాతు మైదానాన్ని ఎత్తు పల్లాలు లేకుండా సమతుల్యం చేయాలని, పక్కనే మురుగునీటి కాల్వ నిర్మించాలన్నారు. మైదానంలో నీరు నిల్వ లేకుండా చక్కని ప్రణాళికతో నిర్మించాలని అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఆయన వెంట డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఈటిసి ప్రిన్సిపాల్, తదితరులు ఉన్నారు.





# లక్ష్యాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించాలి

నిధులు వ్యయం సమర్ధంగా జరగాలని, ప్రస్తుతం ఇ-ఫైల్స్ కూడా అందరికీ అందుబాటులో ఉన్నాయి. ఎంత వేగంగా నిర్ణయం తీసుకుంటున్నారన్నదే ప్రశ్న అని అన్నారు. గతంలో ఒక్క చదువుకే కులం, స్థానికత, ఆదాయం ఇలా వేర్వేరు ధృవపత్రాలు 10 రోజులు ఆఫీసుల చుట్టూ తిరిగి తీసుకోవాల్సి వచ్చేదని, ఈ పరిస్థితి అంతా మారిపోవాలి. కేంద్రం తీసుకొచ్చిన డిజి లాకర్‌ను సమర్ధంగా వినియోగించాలన్నారు. అందరూ అన్ని శాఖలలోని సమాచారాన్ని తెలుసుకుని దానిని గుర్తించి పనిచేయాలన్నారు. పారదర్శకత పాటించటంతో పాటు దానిని ప్రజలకు కూడా సరిగ్గా చెప్పుకోవాలన్నారు. పోలీసు విభాగానికి సంబంధించిన వివరాలు కూడా డేటా లేక్‌కు అనుసంధానం కావాలని సూచించారు.

# వాహనాలను తనిఖీలు చేసిన ఎస్ఐ కె మాధవరావు



(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 6)

మండలంలోని వేములపాడు నుంచి కనిగిరి వెళ్లే వాహనాలను ఎస్సై మాధవరావు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనాలుకు జరిమానా విధించారు. ప్రమాదాల నిర్వహణకు ప్రతి ఒక్కరూ భద్రత నియమాలను పాటించాలని సూచించారు. అలాగే లైసెన్స్ లేని డైవర్లు పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ విధంగా ఆటో డ్రైవర్లు అధిక చార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం

## కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
## ప్రమాదం జరగటం దురదృష్టకరం
## గాయపడ్డ వారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం
## మహిళలు కోలుకొని ఇంటికి వెళ్లే వరకూ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటాం
## ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 6)

ఉలవపాడు వద్ద జాతీయ రహదారిపై గురువారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని, వారు కోలుకునే వరకు అన్ని విధాల అండగా ఉంటామని కందుకూరి శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. రాష్ట్ర మంత్రి నారా లోకేష్‌ని చూసేందుకు వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో మహిళలు ప్రయాణిస్తున్న ఆటో ప్రమాదానికి గురైన సంగతి తెలిసిందే. డ్రైవర్ సహా పదిమంది మహిళలు గాయపడి ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పార్టీ నేతలతో ఒంగోలులోని రిమ్స్ ఆసుపత్రికి వెళ్లి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి, గాయపడ్డ ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. బాధితులతో స్వయంగా మాట్లాడి, ప్రమాద వివరాలను తెలుసుకున్నారు. గాయపడిన వారు ఉలవపాడు మండలం కరేడు పంచాయతీలోని అలగాయపాలెం ఎస్సీ కాలనీకి చెందిన మహిళలు కాగా, వారిలో రావినూతల బేబీ ప్రసన్నకు రెండు కాళ్లు, రావినూతల లక్ష్మికి ఒక కాలు విరిగిపోయింది. అనంతరం ఎమ్మెల్యే నాగేశ్వరావు మాట్లాడుతూ ఇద్దరి కాళ్లకు తీవ్ర గాయాలు అయ్యాయని, మిగిలిన వారందరూ స్వల్ప గాయాలతో బయటపడ్డారని అన్నారు. జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమని, బాధితులు కోలుకొని వారు ఇళ్లకు వెళ్లేంతవరకూ అన్ని విధాల అండగా ఉంటామని చెప్పారు. మంత్రి నారా లోకేష్ కూడా ఈ ప్రమాదం పై స్పందించారని, బాధితులు త్వరగా కోలుకునేలా సరైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులకు ఏ కష్టం వచ్చినా దగ్గరుండి ఆదుకుంటామని చెప్పారు.











# ఎన్నికలకు ముందు వాగ్దానాలు... ఆ తర్వాత తిలోదకాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

**నిత్యం రైతాంగాన్ని మోసం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం**
**డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలులో మాట మార్చారు**
**రైతులకు రెట్టింపు ఆదాయం అమలులో రిక్త హస్తం**
**2025 విద్యుత్ సవరణ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలి**
**13 గంటల పని విధానం జీవోను రద్దు చేయాలి**
**కేంద్రం కార్పొరేట్ అనుకూల వైఖరిని విడనాడాలి**
**సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల సమావేశంలో నాయకుల డిమాండ్**
**26న నిరసన ప్రదర్శన జయప్రదం చేయాలని పిలుపు**

ఎన్నికలకు ముందు వాగ్దానాలు ఇవ్వటం, గెలిచిన తర్వాత వాటికి తిలోదకాలు ఇచ్చి దేశీయ రైతాంగాన్ని మోసం చేయటం కేంద్రంలోని బిజెపికి పరిపాటిగా మారిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ తీరుకు నిరసనగా ఈనెల 26వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో నిర్వహించే నిరసన ర్యాలీలను జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా, ట్రేడ్ యూనియన్ల నాయకులు పిలుపునిచ్చారు. ఒంగోలులోని కామ్రేడ్ తరిమెల నాగిరెడ్డి భవన్లో సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ సమితి ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 26వ తేదీన నిర్వహించే నిరసన ర్యాలీ జయప్రదానికై సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు అధ్యక్షత వహించారు. సమావేశంలో పాల్గొన్న ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె వి వి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులను అమలు చేస్తామని, రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని వంటి పలు హామీలను ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటికి తిరోధకాలు ఇచ్చిందని ధ్వజమెత్తారు. తాజాగా బీహార్ ఎన్నికల సందర్భంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా బీహార్ రైతులకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ఆర్థిక సాయం రూ. 6 వేలు నుండి రూ. 9 వేలుకు పెంచుతామని హామీ ఇచ్చారన్నారు. కేవలం బీహార్ లోనే రైతులు ఉన్నారా, దేశవ్యాప్తంగా ఉన్న రైతులు అమిత్ షాకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కేంద్రం ఇచ్చే కిసాన్ సంవాద్ నిధిని రూ. 12 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు గత 12 సంవత్సరాల కాలంలో కేంద్రంలోనికేంద్రంలోని ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాల కారణంగా లక్ష 50 వేల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ప్రతిరోజు 31 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇవన్నీ కేంద్ర ప్రభుత్వ హత్యలే అని అభివర్ణించారు. రాష్ట్రవ్యాప్తంగా 300 కరువు మండలాలు ఉంటే, 150 మండలాలు వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొన్నాయన్నారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు రాష్ట్ర ప్రభుత్వం కేవలం 37 కరువు మండలాలు మాత్రమే ప్రకటించింది అన్నారు. తుఫాను కురిసిన వర్షాలతో కరువు మండలాలు తగ్గుతాయా అని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా 87 వేల హెక్టార్లలో మొంథా తుఫాన్ కారణంగా రైతులు పంట నష్టపోయారన్నారు. పంట నష్టం జరిగిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు, ప్రకృతి వైపరీత్యాలు దేశవ్యాప్తంగా రైతాంగంతో ఆటలాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 26వ



తేదీన నిర్వహించే నిరసన ప్రదర్శనలు జిల్లాలోని రైతాంగం విలువ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాకు ఇచ్చిన మాట తప్పిందన్నారు. హామీ ఇచ్చిన ప్రకారం పంటల మద్దతు ధర చట్టం చేయకపోగా, రద్దు చేసిన మూడు నల్ల వ్యవసాయ చట్టాల కన్నా ప్రమాదకరమైన విధానాలను రూపొందించింది అన్నారు. కార్పొరేట్ కంపెనీలకు కట్టబట్టేందుకు అనుకూలంగా విద్యుత్ చట్టం ప్రకటించి, వ్యవసాయ రంగం యావత్తు కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టేందుకు అనుగుణమైన మార్కెటింగ్ విధానాలు తీసుకువచ్చింది అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటుకరించి ఎందుకు కుట్రలు సాగుతున్నాయి అన్నారు. కార్పొరేట్ వ్యక్తులకు కారు చౌకగా భూములు కట్టబెడుతున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోపోతే ప్రజాగ్రహం రుచిచూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని హెచ్చరించారు. ఈనెల 26వ తేదీన నిర్వహించే నిరసన ర్యాలీని జయప్రదం చేయాలని కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ జిల్లాలో బర్లీ పొగాకు కొనుగోలుకు నిధులు కేటాయించినప్పటికీ, కొనుగోలు మాత్రం జరగలేదన్నారు. వర్జీనియ పొగాకు వచ్చే ఏడాది రైతులు సాగు చేయరనే భయంతో ఇప్పుడు కంపెనీలు క్వింటాకు రూ. 35 వేలు వంతున కొనుగోలు చేస్తున్నాయన్నారు. ఇందులో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేదని, కేవలం కంపెనీల స్వార్థం ఉందన్నారు. గత రెండు సంవత్సరాలుగా శనగ పంట కోల్డ్ స్టోరేజీలలో మగ్గుతున్నాయన్నారు. అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సాగర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకాన్ని 200 రోజులకు పెంచి , రోజు వారి కూలీ రూ. 700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన రెట్టింపు ఆదాయం దేశీయ రైతుకు ఎక్కడ రావటం లేదని, దాని స్థానంలో అధిక ధరల కారణంగా రెట్టింపు పెట్టుబడి పెరిగి, రైతులు మరింత అప్పుల ఊబి లో కూరుకుపోతున్నారన్నారు. సుప్రీంకోర్టులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఎన్నికల హామీ డాక్టర్ స్వామినాథన్ సిఫార్సులు అమలు చేయలేనని అఫిడవిట్ దాఖలు చేయటమంటే రైతాంగాన్ని నిలువునా మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు. ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి మాట్లాడుతూ రైతుల, కౌలు రైతుల,, వ్యవసాయ కార్మికుల, రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు.ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 4 లేబర్ కోడ్ లు గా మార్చి కార్మిక చట్టాలను, హక్కులను హరించి వేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని గంటల స్థానంలో 16 గంటల పని విధానాన్ని జీవో చేయటం దుర్మార్గమన్నారు. ఎంతోకాలం కష్టించి పనిచేసిన కార్మికులకు పింఛన్ కేవలం రూ. 800 ఇస్తున్నారు అన్నారు. అయితే సాధారణ పౌరులకు వృద్ధాప్య పింఛన్ రూ. 4 వేలు ఇస్తున్నారన్నారు. ఇదెక్కడ చోద్యమని ప్రశ్నించారు. కార్మికుల పింఛను కూడా వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్ రాజశేఖర్ మాట్లాడుతూ ఈనెల 26న జరుగుతున్న కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించే నిరసన కార్యక్రమంలో తాము భాగస్వామ్యం అవుతావని తెలిపారు. కౌలు రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి బాలకోటయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తాను అనుకున్న ప్రజా, రైతాంగ, వ్యవసాయ కార్మిక, కార్మిక, యువజన, విద్యార్థి వ్యతిరేక చట్టాలను అమలు చేసేందుకు, అవసరమైతే రాజమార్గాన్ని, లేకుంటే దొడ్డి మార్గాన్ని ఎన్నుకోవడంలో, కుట్రలు చేయటంలో పరిణితి చెందిందన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 26 నిర్వహించే నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సమావేశంలో ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు, రైతులు చెరుకూరి వాసు, దాసరి వెంకటేశ్వర్లు, పావులూరి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ బాధితులకు కందుకూరు రెడ్ క్రాస్ సాయం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ కే అనుష**





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 6)

మొంథా తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు ఇల్లు దెబ్బతిన్న విప్పగుంట రోడ్డు వ్యవసాయ మార్కెట్ పక్కన నివసిస్తున్న పేదలకు కందుకూరు సబ్ డివిజన్ తరపున వంట సామాగ్రి, టార్పాలిన్ పట్టలు, దోమతెరలు,రగ్గులు ముఖ్య అతిథి మున్సిపల్ కమిషనర్ కే అనూష చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తుఫాను కారణంగా ఇబ్బంది పడుతున్న పేద ప్రజలకు రెడ్ క్రాస్ ద్వారా సేవలందించే కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.రెడ్ క్రాస్ ద్వారా సేవలందిస్తున్న చన్నా రామాంజనేయులను ఆమె అభినందించారు. డాక్టర్ తన్నీరు మల్లికార్జునరావు చేతుల మీదుగా ఇద్దరికీ వినికిడి యంత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోకందుకూరు సబ్ బ్రాంచ్ రెడ్ క్రాస్ చైర్మన్ చన్నా రామాంజనేయులు,డాక్టర్ వైష్ణవి, డాక్టర్ చక్కా వెంకట కేశవరావు,డాక్టర్ రవ్వా శ్రీనివాసులు, చిలకపాటి మధు, మాధవ, ఆశా వర్కర్లు కరిమున్నిషా తదితరులు పాల్గొన్నారు.

# కంభం చెరువుకి ఇప్పుడే ఎవరు వెళ్ళకండి

**ఎస్ఐ నరసింహారావు**

**చెరువుకి వెళ్లే మార్గంలో అలుగు వద్ద బందోబస్తు ఏర్పాటు**



(షణ్ముఖ వెలుగు, కంభం, నవంబర్ 6)

కంభం చెరువుకి వెళ్లే రహదారి వద్ద అలుగు ఉధృతి అధికంగా ఉండటం, ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కంభం ఎస్సై నరసింహారావు తక్షణ చర్యలు చేపట్టారు. ఎవరూ చెరువు వద్దకు, అలుగు ప్రవాహం వైపునకు వెళ్లకుండా గట్టి బందోబస్త్ ఏర్పాటు చేశారు. భారీ వర్షాల కారణంగా చెరువులోకి నీటి ప్రవాహం పెరిగి, అలుగు ఉధృతంగా పారుతోంది. ఈ ప్రమాదకర పరిస్థితుల్లో సెల్ఫీలు తీసుకునేందుకు, ప్రవాహాన్ని చూసేందుకు కొందరు ప్రజలు చెరువు వైపు వస్తున్నారు. దీంతో ప్రాణ నష్టం వాటిల్లే అవకాశం ఉందని భావించిన ఎస్సై నరసింహారావు, వెంటనే తమ సిబ్బందితో కలిసి చెరువు పరిసర ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేశారు. ప్రవాహం తగ్గేంత వరకు ప్రజలెవరూ చెరువు కట్టపైకి, అలుగు వద్దకు రావొద్దని ఎస్సై నరసింహారావు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

# ఎస్సీ, బీసీ హాస్టళ్ల కోసం స్థలం పరిశీలన

**ఇన్చార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామకృష్ణ**



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 6)

మండల కేంద్రంలో ఎస్సీ, బీసీ హాస్టళ్ల ఏర్పాటుకు అవసరమైన స్థలాలను గుర్తించేందుకు గురువారం ఇంచార్జి సబ్ కలెక్టర్ వెంకట శివరామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ దిలీప్ కుమార్‌ను స్థల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి సబ్ కలెక్టర్ మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా అద్దె భవనాలలో బీసీ, ఎస్సీ హాస్టల్‌లో ఉన్నందున విద్యార్థులకు నూతన భవనాల కొరకు స్థలాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. మండల కేంద్రంలో అనువైన విధంగా విద్యార్థులకు ఉండేలా స్థలాన్ని పరిశీలించటం జరిగిందన్నారు. త్వరలోనే విద్యార్థిని, విద్యార్థులకు సొంత భవనాలను ఏర్పాటు చేయడానికి సన్నద్ధం చేస్తున్నామని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కృష్ణ, వార్డెన్ కుమార్, సర్వేయర్ శివ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పన దిశగా కె ఎల్ యూనివర్సిటీలో ఐటి పరిశ్రమలు

**నెల్లూరు ధనలక్ష్మి పురం శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో**

**విద్యార్థుల అవగాహన సదస్సు**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)

కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ విజయవాడ, హైదరాబాద్ , బెంగుళూరు క్యాంపస్లలో 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికై జాతీయ స్థాయిలో ప్రతిభ పరీక్షని నవంబర్ 14 నుండి 18 వరకు నిర్వహిస్తున్నట్లు కే.ఎల్. డీమ్డ్ యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డాక్టర్ జె శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నెల్లూరు ధనలక్ష్మి పురంలోని శ్రీ చైతన్య కళాశాల ఆవరణలో విద్యార్థుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో జరిగే ఈ పరీక్షలో ప్రతిభావంతులైన విద్యార్థులకు 100 కోట్ల రూపాయల మేర మెరిట్ స్కాలర్ షిప్స్ అందజేస్తున్నట్లు వివరించారు. అదే విధంగా దేశ వ్యాప్తముగా నాణ్యత ప్రమాణాలకు అనుగుణముగా కే ఎల్ యూనివర్సిటీ 26వ ర్యాంకు (యన్ ఐఆర్ యఫ్) సాధించినట్లుగా తెలిపారు. దేశ విదేశాలలో ప్రఖ్యాత కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలియజేశారు. ప్రపంచ సాంకేతిక సవాళ్ళకు అనుగుణముగా సమగ్ర నైపుణ్యాల అభివృద్ధి దిశగా విద్యా ప్రణాళిక రూపొందిస్తున్నామని తెలియజేశారు. గడిచిన 30 సంవత్సరములుగా ప్రతిభ ఆధారితముగా విద్యార్థి యొక్క నైపుణ్యం మేరకు సంవత్సరానికి 40 లక్షల నుండి 75 లక్షల వరకు అత్యధిక వేతనాలు పొందిన వారు కూడా ఉన్నారని తెలియజేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరములో ప్రపంచములో ఉన్న అన్ని బహుళ జాతి కంపెనీలు కే ఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఉన్న ప్రతిభ గల విద్యార్థుల కొరకు అన్వేషిస్తున్నాయని, ఈ విద్యా సంవత్సరంలో తమ విద్యార్థులు జాతి అంతర్జాతీయ కంపెనీలలో 8,600లకు పైగా ఫ్రీ క్యాంపస్ ప్లేస్ మెంట్స్ ఆఫర్స్ పొందారని తెలిపారు అలాగే తమ విద్యార్థులు ఈ నెల అక్టోబర్ 18న నింగిలోకి ప్రవేశ పెట్టిన మూడు శాటిలైట్ల ప్రయోగం విజయవంతమైనదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ధనలక్ష్మి పురంలోని శ్రీ చైతన్య కళాశాల డీన్ జి శ్రీ రామ్, ప్రిన్సిపల్స్ డి శ్రీధర్, యం దిలీప్ కుమార్, కె సురేష్ బాబు, షేక్ ఇంతియాజ్, టి వెంకటేశ్వర్లు, కె సురేంద్రబాబు, యస్ ప్రియాంక, షేక్ షామియా భాను, వి సరితరెడ్డి, కే ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ అసిస్టెంట్ డైరెక్టర్ ఇంటెర్నేషనల్ అడ్మిషన్స్ ఇంచార్జ్ డాక్టర్ జె వి షణ్ముక కుమార్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక జోనల్ హెడ్ బి శివరామకృష్ణ, కే ఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రకాశం, నెల్లూరు జిల్లాల రీజినల్ మేనేజర్ కె రాంబాబు, మేనేజర్లు ఆర్ శేఖర్ బాబు, జి పార్థసారథి, షేక్ నాయబ్, పి ఆంజనేయ వర ప్రసాద్‌రావు, ఏ మస్తాన్‌వలి, టి రజితలక్ష్మి, కె సౌభాగ్య లక్ష్మి, కళ్యాణ్, కేఎల్ యూనివర్సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





## నీలం కృషితో ప్రకాశం జిల్లాకు ప్రత్యేకంగా కోటి రూపాయలు రిలీఫ్ మంజూరు చేసిన మంత్రి స్వామి

### మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి వెల్లడి







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)
దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాల మహానాడు జిల్లా కార్యదర్శి కాకుమాను రవి మాట్లాడుతూ, దళిత నేత నేలం నాగేంద్రరావు కృషి ఫలితంగా ప్రకాశం జిల్లాకు ప్రత్యేకంగా కోటి రూపాయల ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారని రవి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నిలిచిపోయిన ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ బిల్లులను మంజూరు చేయాలని దళిత నాయకుడు నేలం నాగేంద్రరావు, సాంఘిక సంక్షేమ శాకా మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామిని, రాష్ట్ర ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ లావణ్య వేణిని కలిసి డిమాండ్ చేసినట్లు తెలిపారు. దీని ఫలితంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సుమారు 28 కోట్ల రూపాయలు విడుదల కాగా, ప్రకాశం జిల్లాకు ఆరుకోట్లు మంజూరైనా, పూర్తిస్థాయి నిధులు అందకపోవడంతో మంత్రి స్వామిని మళ్లీ కలిసినట్లు రవి తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి మంత్రి డోల బాల వీరాంజనేయ స్వామి ప్రత్యేక చర్యలు తీసుకుని ప్రకాశం జిల్లాకు అదనంగా ఒక కోటి రూపాయలు నిధులు విడుదల చేయడం జరిగిందని చెప్పారు. త్వరలో ఈ నిధులను జిల్లా కలెక్టర్ రాజాబాబు ఆధ్వర్యంలో నేరుగా ఎస్సీ, ఎస్టీ బాధితుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు కాకుమాను రవి తెలిపారు. ఈ చర్యతో దళిత, గిరిజన వర్గాలకు పెద్ద ఉపశమనం లభిస్తుందని ఆయన అన్నారు.

## స్త్రీ నిధి పోస్టర్ విడుదల

### మన డబ్బులు మన లెక్కల పైన ట్రైనింగ్






(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 6)
పొదిలి వెలుగు, డిఆర్‌డిఏ కార్యాలయం నందు గురువారం గ్రామ సంఘం అసిస్టెంట్‌లకు రివ్యూ సమావేశం ఏర్పాటు చేసారు. ఇందులో లైవ్లీ హుడ్ డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ దానం, స్త్రీ నిధి జిల్లా అసిస్టెంట్ మేనేజర్ ఉదయ కుమార్ హాజరై స్త్రీ నిధి పోస్టర్ విడుదల చేయడం జరిగింది. స్త్రీ నిధి ఏజీఎం ఉదయ్ కుమార్ మాట్లాడుతూ శ్రీనిధిలో పారదర్శకత తీసుకురావడానికి ఒక గ్రూపు సభ్యురాలు లక్ష రూపాయల వరకు లోన్ ఇవ్వడం జరుగుతుందని గ్రూప్ మొత్తం ఎనిమిది లక్షలు లోను ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారు. ఈ పోస్టరు విడుదల ద్వారా శ్రీనిధి గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకొనేలా పబ్లిక్ ప్లేసుల్లో వీటిని అంటించడం జరుగుతుందని తెలియజేశారు. డిస్టిక్ ప్రాజెక్ట్ మేనేజర్ దానం మాట్లాడుతూ గ్రూపు సభ్యుల్లో జీవనోపాదు లు పెంచుకోవాలని వీటికి ప్రత్యేకంగా లోన్స్ కూడా ఇవ్వడం జరుగుతుందని తెలియజేయడం జరిగింది. అనంతరం స్టేట్ టు సిఆర్‌పి ఈశ్వరి గ్రామ సంఘ అసిస్టెంట్లకు ఈనారీలకు మన డబ్బులు మన లెక్కలు పైన ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది ఈ మన డబ్బులు మన లెక్కలు ద్వారా ప్రతి గ్రూపు సభ్యులు వారు కట్టిన మొత్తము వారు పొదుపు చేసిన మొత్తము వాయిస్ మెసేజ్ ద్వారా వినవచ్చని దీని ద్వారా ఒక యాప్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపిఎమ్ గోపాలకృష్ణ, మండల సమాఖ్య అధ్యక్షురాలు మెహరున్నిషా, సెక్రెటరీ అరుణ, ట్రెజరీ సులోచన, సీసీలు రాజయ్య, వెంకటరెడ్డి, దాసు, అకౌంటెంట్ శ్రీదేవి, గ్రామ సంఘం అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా వాహనాల పై ముమ్మరంగా స్పెషల్ డ్రైవ్










(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)
ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మూడవ రోజు ప్రకాశం జిల్లా వ్యాప్తంగా ముమ్మరంగా స్కూల్ బస్సులు, ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులు, లారీలు, వ్యాన్లు, ఇతర వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు పోలీస్ అధికారులు, సిబ్బంది. జిల్లా వ్యాప్తంగా నిన్న (బుధవారం) జరిగిన ఈ స్పెషల్ డ్రైవ్‌లో మొత్తం 33 టీమ్‌లు ఏర్పాటుచేసి 2,044 వాహనాలను తనిఖీ చేసారు. సరైన పత్రాలు లేని వాహనాలు మరియు ఇతర నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి 213 వాహనాలను గుర్తించి వాటికి ఈ చలానా ద్వారా రూ.1,56,275 జరిమానా విధించడం జరిగినది. మూడో రోజు ఉదయం నుండి 33 టీంలతో పోలీసులు వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ప్రతి పత్రాలను పరిశీలించారు. గురువారం ప్రత్యేకంగా ప్రతి స్కూల్ బస్సులో డ్రైవర్స్‌తో పాటు విద్యార్థులకు కూడా రహదారి భద్రతపై అవగాహన కల్పించారు. డ్రైవింగ్ చేస్తున్న సమయంలో డ్రైవింగ్‌పై పూర్తి దృష్టి పెట్టకపోవడం, ఇక్కడక్కడ దృష్టి మళ్లించడం వలననే ఎక్కువ శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసు సిబ్బంది విద్యార్థులకు వివరించారు. అలాగే, మీ తండ్రి లేదా పెద్దవారు వాహనం నడుపుతున్న సమయంలో వారిని మాట్లాడించడం, దృష్టి మళ్లించడం వంటివి చేయకూడదని, డ్రైవింగ్ సమయంలో వాహనం నడుపుతున్న వ్యక్తి పట్ల వెనుక కూర్చున్నవారికి కూడా బాధ్యత ఉందని పోలీసులు విద్యార్థులకు తెలియజేశారు. డ్రైవింగ్ చేస్తున్నారులే... వాళ్ళు ఎటు చూస్తే... మనకేందుకులే అనుకుంటే మనతోపాటు రోడ్డు మీద వెళ్ళుతున్న ఇతర వాహన చోదకులు తీవ్రంగా నష్టపోతామని పోలీసు సిబ్బంది విద్యార్థులకు వివరించారు. డ్రైవింగ్ చేస్తున్న వాళ్ళు కొద్దిపాటి నిర్లక్ష్యం వల్లన ఎదైన యాక్సిడెంట్ జరిగితే.. ఆ కుటుంబం రోడ్డున పడుతుందని విద్యార్థులకు గుర్తు చేశారు. రోడ్డు ప్రమాదాల పై విద్యార్థి దశ నుండి నేర్చుకుంటే... వచ్చే తరం ట్రాఫిక్ రూల్స్ తోపాటు వేగనియంత్రణ పై అవగాహన ఉంటుందన్నారు. ఇదిలా ఉంటే ప్రతి వాహనంలో కచ్చితంగా గాజు బ్రేకర్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటివి పని ఉండాలని బస్సు డ్రైవర్స్ కు సూచించారు. అలా పరికరాలు లేని వాహన డ్రైవర్స్ కు వాటి వల్లన కలిగే ఉపయోగాలను వివరించి కొనుగోలు చేయాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ కొత్తగా వాహనం కొనుగోలు చేసిన సమయంలో కంపెనీ ఇచ్చిన సేఫ్టీ మెథడ్స్ వాహనంలో పెట్టుకోవడం వల్లన ఎదైన ప్రమాదం జరిగితే వేంటనే ఫస్ట్ ఎయిడ్ చేసుకునే అవకాశం ఉంటున్నారు. ఇలాంటి పరికరాలు లేని వాహనాలను మొదటి తప్పు గా విడిచి పెడితున్నామని, మరోసారి కనిపిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మోటార్ వాహన చట్టం నిబంధనలు ఎవరు ఉల్లంఘించిన అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# మార్కాపురంలో ‘ఇంటింటికీ స్వదేశీ’ నినాదం

### బీజేపీ నేత డాక్టర్ ఏలూరి




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 6)
బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపు మేరకు ప్రకాశం జిల్లా మార్కాపురం టౌన్ లో బీజేపీ నేతలు ప్రవాస యోజన కార్యక్రమం నిర్వహించారు.. టౌన్ కమిటీ శక్తి కేంద్రాలు, బూత్ కమిటీల పటిష్టతతో పాటు “స్వదేశీ వస్తువుల వినియోగం” పై విస్తృతంగా చర్చించారు. జిల్లా అధ్యక్షుడు సెగ్గం శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి శక్తీ ప్రముఖ్ గా బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి హాజరయ్యారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన “ప్రతి ఇంట స్వదేశీ - ఇంటింటా స్వదేశీ” అనే నినాదాన్ని ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తామని తెలిపారు. వికసిత భారత్-2047 లక్ష్యాన్ని సాధించేందుకు ఆత్మనిర్భర భారత్ మార్గంలో స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించడం అత్యవసరమని అన్నారు. దేశీయ ఉత్పత్తులను ప్రోత్సహించడం ద్వారా స్థానిక స్థాయిలో ఉపాధి అవకాశాలు పెరిగి, దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. స్వదేశీ అంటే అంతర్జాతీయ వాణిజ్యాన్ని నిరాకరించడం కాదని, దేశీయ ఉత్పత్తుల నాణ్యత, సామర్థ్యం, పోటీ శక్తి పెంచి ప్రపంచ స్థాయిలో నిలబెట్టడం లక్ష్యమని వివరించారు. అలాగే, పర్యావరణహితమైన స్థానిక ఉత్పత్తులను వినియోగించడం ద్వారా పర్యావరణ సంరక్షణతో కూడిన ఆత్మనిర్భర భారత్ సాధనలో ప్రతి పౌరుడు భాగస్వామిగా మారాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ కరపత్రాల పంపిణీ చేస్తామని ఏలూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు , పార్టీ నాయకులు శాసనాల సరోజిని దేవి, పీవీ కృష్ణారావు, చెన్నయ్య, ఆంజనేయులు, సతీష్, ప్రవీణ్, లక్ష్మీదేవి , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ఉభయ దేవాలయాలను దర్శించుకున్న ఒంగోలు ఎమ్మెల్యే

### కార్తీక మాసంలో ప్రత్యేక పూజలు పాల్గొన్న


### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు దంపతులు

(షణ్ముఖ వెలుగు, త్రిపురాంతకం, నవంబర్ 6)
మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలైన శ్రీ త్రిపురాంతకేశ్వర స్వామి, శ్రీమత్ బాలత్రిపుర సుందరిదేవి అమ్మవారి ఆలయాల్లో కార్తీకమాసంలో గురువారం ప్రత్యేక పూజల్లో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు దంపతులు పాల్గొన్నారు. వీరికి ఆలయ సిబ్బంది మంగళ వాయిద్యలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతః పలికారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదలను అందించారు. వైపాలెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరివెంట ఆలయ ఈఓ అనిల్, ఆలయ సిబ్బంది, మార్కెట్ యార్డ్ చైర్మన్ చేకూరి సుబ్బారావు, తెలుగుదేశం మండల కన్వీనర్ వలరాజు, దేవినేని చలమయ్య, లక్ష్మణ్ చౌదరి అన్ని మండలాల కన్వీనర్ మండల తెలుగు యువత అధ్యక్షులు గుత్తా చంటి, ఓట్ల వెంకటేశ్వర్లు, మల్లెల అల్లూరిరెడ్డి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.









# ఓటర్ల ప్రక్షాళన జాబితా రూప కల్పన పై దృష్టి సారించాలి

### ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్






(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 6)
ఓటర్ల ప్రక్షాళన జాబితా (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) రూప కల్పనపై జిల్లా ఎన్నికల అధికారులు దృష్టి సారించాలని ఏపీ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ తెలిపారు. ఓటర్ల ప్రక్షాళన జాబితా తయారీపై అన్ని జిల్లాల కలెక్టర్లకు గురువారం వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం జరిగింది. ఓటర్ల జాబితా రూపకల్పనకు బిఎల్‌ఓ లు సర్వే చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి చెప్పారు. 2002 సంవత్సరం నాటి ఓటర్లు, 2025 ఓటర్ల జాబితాతో పోల్చి విచారణ చేయాలన్నారు. ఇంటింటా ఓటర్ల సర్వే విచారణ జరపాలన్నారు. 2002 సంవత్సరంలో ఓటర్ల జాబితాలో పేర్లు ఉన్నవారు ఆధారాలు చూపించాల్సిన అవసరం లేదన్నారు. 1987 నుంచి 2004 వరకు ఓటర్ల జాబితాలో ఉన్న ఓటర్ల ను తండ్రి పేరుతో అనుసంధానించాలన్నారు. 2004 తర్వాత ఓటర్లుగా నమోదైన వారంతా తల్లిదండ్రులు లేదా కుటుంబ సభ్యుల ధ్రువీకరణ తప్పనిసరిగా ఉండాలన్నారు. బి ఎల్ ఓ లు ఇంటింటా సర్వే చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల ధ్రువీకరణ పత్రాల పరిశీలన తప్పనిసరిగా చేపట్టేలా అధికారులు శిక్షణ ఇవ్వాలన్నారు. ఈ ప్రక్రియను రాజకీయ పార్టీల భాగస్వామ్యంతో చేపట్టాలన్నారు. నూతనంగా ఓటు హక్కు పొందిన వారికి ఓటర్ల గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు. వేమూరు నియోజకవర్గానికి ఈఆర్వో పోస్ట్ ఖాళీ అయిందని, తక్షణమే ఉప కలెక్టర్ ను నియమించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఇక్కడ పనిచేస్తున్న ఉప కలెక్టర్ నాగిరెడ్డి వేరొక జిల్లాకు బదిలీపై వెళ్లారని, ఆ స్థానంలో మరొకరిని నియమించాలని కోరారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ జి గంగాధర్ గౌడ్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎస్.కె షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆటో కారు ఢీకొన్న సంఘటనలో 12 మందికి గాయాలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**

ఉలవపాడు మండలంలోని అలగాయపాలెం వద్ద ఆటో కారు ఢీకొన్న సంఘటనలో 12 మందికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. క్షతగాత్రులు రావినూతల మరియమ్మ, రావినూతల బేబీ ప్రసన్న, రావినూతల లక్ష్మమ్మ (తలకి బలమైన గాయమైంది), రావినూతల ప్రభావతి, గోచిపోతు శిరీష, చెరుకూరి అనూష, చెరుకూరి మరియమ్మ, చెరుకూరి సునంద, చెరుకూరి లక్ష్మి, చెరుకూరి హరి, రావినూతల ఎలమందమ్మలను ఒంగోలు రిమ్స్‌కి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ఒకరికి తీవ్రమైన గాయాలు అయినట్లు తెలిసింది. క్షతగాత్రులను కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కావలి రావడం జరిగిందని ఆయన వచ్చిన సందర్భంగా తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు సంతోషంగా కావలిలో జరిగిన కార్యక్రమానికి హాజరయ్యారని అన్నారు. కావలి నుండి పర్యటన ముగించుకొని తిరిగి వస్తున్న సమయంలో తిరిగి వస్తుండగా ఆటో కారు ఢీకొన్నాయని, కొద్ది మందికి గాయాలు కాగా వారంతా తెలుగుదేశంపార్టీ కుటుంబ సభ్యులు అని, వారిని వెంటనే రిమ్స్‌లో చేర్చడం జరిగిందని, అన్ని సదుపాయాలు కల్పించాలని అన్నారు. క్షతగాత్రులను వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని, వారు కోలుకునేంతవరకు వారి వెంట ఉంటామన్నారు. ఈ ఘటన జరగటం దురదృష్టకరమని, అంతా సంతోషంగా జరిగినా చివరిలో ఇలా జరగటం బాధాకరమన్నారు. పరామర్శించిన వారిలో మాజీ పాలకేంద్రం చైర్మన్ చల్లా శ్రీనివాసరావు, జిజిహెచ్ డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్‌లు వారికి అందుతున్న వైద్య సహాయాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకు వివరించారు.

# రోడ్డు భద్రత పై అవగాహన కార్యక్రమం





## లారీ యజమానులు, డ్రైవర్లతో ప్రత్యేక సమావేశం
## ట్రాఫిక్ నియమాలు పాటించండి
## రోడ్డు ప్రమాదాల బారిన పడకండి
## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలి
## మార్కాపురం డిఎస్పీ యు నాగరాజు

**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 6)**

రోడ్డు ప్రమాదాల నివారణనే లక్ష్యంగా ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు మార్కాపురం డీఎస్పీ యు నాగరాజు ఆధ్వర్యంలో గురువారం బేస్తవారిపేట పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో లారీ యజమానులు, డ్రైవర్లు, క్లీనర్లు, ప్రజలతో కలిసి రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ యు నాగరాజు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల వల్ల ప్రతి సంవత్సరం అనేక మంది మరణిస్తున్నారని, దాని వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని గుర్తుచేసి సీట్ బెల్ట్ లేకుండా, మద్యం సేవించి, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకూడదని సూచించారు. ట్రిపుల్ రైడింగ్, ఓవర్‌స్పీడ్ డ్రైవింగ్, ర్యాష్ డ్రైవింగ్ (నిర్లక్ష్యంగా వేగంగా నడపడం) చేయకూడదన్నారు. మైనర్లు వాహనాలు నడపడం నేరం అని తెలిపారు.

**వాహన యజమానులు, డ్రైవర్లకు పలు సూచనలు**

వాహనాలకు సంబంధించిన అన్ని పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఇన్సూరెన్స్, ఫిట్నెస్ సర్టిఫికేట్, పర్మిట్‌లు మొదలైనవి ఎల్లప్పుడూ వాహనంలో ఉండాలన్నారు. వాహనంలో అగ్ని నియంత్రణ పరికరం మరియు ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. వాహనంలో రిఫ్లెక్టివ్ బోర్డులు, సూచిక లైట్లు, రియర్ ప్రొటెక్షన్ పరికరాలు తప్పనిసరిగా అమర్చుకోవాలన్నారు. లారీ డ్రైవర్లకు తగినంత విశ్రాంతి (నిద్ర) ఉండేలా యజమానులు చూడాలి. అలసటగా అనిపిస్తే వాహనాన్ని భద్రమైన ప్రదేశంలో ఆపి విశ్రాంతి తీసుకోవాలని, రెండవ డ్రైవర్ ఉంటే దూర ప్రయాణాల్లో మార్చుకొని డ్రైవింగ్ చేయాలన్నారు. మద్యం తాగి డ్రైవింగ్ చేయరాదని, మద్యం సేవించి వాహనం నడపడం చాలా ప్రమాదమని, చట్టపరంగా తీవ్రమైన చర్యలు తీసుకోవటం జరుగుతుందని హెచ్చరించారు. వాహనాలను ఓవర్ లోడ్ చేయరాదని, అధిక బరువు ఉండటం వల్ల వాహన నియంత్రణ కోల్పోయే ప్రమాదం ఉంటుంది. రాష్ డ్రైవింగ్, ఓవర్ టేకింగ్, సడన్ ల్యాన్ మారటం చేయరాదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ ఉపయోగించి డ్రైవింగ్ చేయకూడదని, అవసరమైతే వాహనం ఆపి మాత్రమే మాట్లాడాలన్నారు. వాహన టైర్లు, బ్రేకులు, లైట్లు, సూచికలు సక్రమంగా పనిచేస్తున్నాయా అని తరచూ తనిఖీ చేయాలన్నారు. ప్రమాదం సంభవించినప్పుడు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ లేదా ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలని, సంఘటన స్థలం నుండి పారిపోకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో లారీ యజమానులు, డ్రైవర్లు రోడ్డు భద్రతా నియమాలు కచ్చితంగా పాటించేందుకు, ఈ అవగాహనను ఇతరులకు పంచేందుకు ప్రమాణం చేశారు. పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని డీఎస్పీ సూచించారు. కార్యక్రమంలో కంభం సీఐ కె మల్లికార్జున, బేస్తవారిపేట ఎస్ఐ రవీంద్రరెడ్డి, కంభం ఎస్ఐ నరసింహారావు, సిబ్బంది పాల్గొన్నారు.



# బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తాం

## జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**

చీమకుర్తి మండలం బండ్లమూడిలో దాడికి గురైన బాధితులకు ప్రభుత్వం తరపున న్యాయం జరిగేలా చూస్తామని జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల కృష్ణ చెప్పారు. ఈ ఘటనలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు కావడంతో ఒంగోలు రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులకు రిలీఫ్ కింద గురువారం ఆయన ఆర్థిక సహాయం అందించారు. కంట్లం ఏసుదాసుకు రూ.50 వేలు, కంట్లం రామయ్యకు రూ.25 వేలు, కంట్లం ఎలీసమ్మకు రూ.25 వేలు, కంట్లం ఏసేపుకు రూ.25 వేలు విలువైన బ్యాంకు చెక్కులను ఇచ్చారు. బాధితులకు అందిస్తున్న వైద్య వివరాలను డాక్టర్లను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ వెంట డిఆర్ఓ బి చిన ఓబులేసు, ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, చీమకుర్తి తహసిల్దార్ బ్రహ్మయ్య, ఇతర అధికారులు ఉన్నారు.

# పలు ముస్లిం కుటుంబాలు టీడీపీలో చేరిక

## పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఎమ్మెల్యే కందుల





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 6)**

పట్టణంలోని గొర్లగడ్డ ప్రాంతానికి చెందిన పెద్దలు పటాన్ సర్దార్‌ఖాన్ నేతృత్వంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి స్వగృహంలో పలు ముస్లిం కుటుంబాలు గురువారం తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారందరికీ ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పటాన్ ముషరత్ ఖాన్, పటాన్ ఫర్హాన్ ఖాన్, షేక్ అఫషాన్ ఖాన్, షేక్ రియాన్, తదితరులున్నారు.

# మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల

### చిట్టిచర్లను సందర్శించిన ఎంఈఓ





**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 6)**

బేస్తవారిపేట మండల విద్యాశాఖ అధికారి రమణారెడ్డి, చిట్టిచర్ల ప్రాథమిక పాఠశాలను సందర్శించి సందర్శించి ప్రాథమిక పాఠశాల రికార్డులను పరిశీలించారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినందుకు మధ్యాహ్న భోజనాన్ని బాగా నిర్వహిస్తున్నందుకు ఉపాధ్యాయులను, వంటవారిని అభినందించి, సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు.

# నేడు చీరాలకు జిల్లా ఇంచార్జి మంత్రి రాక


### జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, బాపట్ల, నవంబర్ 6)**

జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం జిల్లా లో పర్యటిస్తారని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాపట్ల పార్లమెంట్ సభ్యులు మరియు లోక సభ ప్యానల్ స్పీకర్ తెన్నేటి కృష్ణ ప్రసాద్‌తో కలసి శుక్రవారం ఉదయం 10 గంటలకు చీరాల మున్సిపాలిటీ పరిధిలో నూతన అగ్నిమాపక స్టేషన్ నిర్మాణానికి చేయనున్న శంఖుస్థాపన కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొననున్నారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ఎమ్మెల్యే కందుల నివాసానికి విచ్చేసిన ఎమ్మెల్యే దామచర్ల దంపతులు





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 6)**

ఒంగోలు ఎమ్మెల్యే రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు దామచర్ల జనార్ధన్‌రావు కుటుంబ సమేతంగా మార్కాపురం పట్టణంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆహ్వానం మేరకు వారి స్వగృహానికి విచ్చేశారు. ఈ సందర్భంగా వారిరువురు పలు విషయాల పై చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, మార్కాపురం తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఛిద్రమై పోయిన రోడ్డు ప్రయాణికులకు తప్పని తిప్పలు

### పట్టించుకోని అధికారులు
### మార్కాపురం పట్టణ ఎంపీజే అధ్యక్షుడు షేక్ నాగూర్ మీరావలి









**(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, నవంబర్ 6)**

రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ మొంథా తుఫాను వల్ల మండల కేంద్రమైన తర్లుపాడు నుండి తుమ్మలచెరువు గ్రామం మీదుగా కలుజువ్వలపాడు గ్రామానికి వెళ్లే మధ్యలో జగన్నాధపురం గ్రామానికి సమీపాన ఉన్న రోడ్డు భారీ కోతకు గురికావడంతో రైతులు, వ్యవసయ కూలీలు, వాహనదారులు, బాటసారులు ఎక్కడ ప్రమాదం సంభవిస్తుందోనని భయాందోళనకు గురవుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్ట్ నిమిత్తం గ్రామ పొలాలలో తీసిన కాలువలలో భారీగా నీరు చేరడంతో తారు రోడ్డు కోతకు గురి కావడం జరిగింది. దీంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని గమనించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులైన సివిల్ పబ్లిక్ వెల్ఫేర్ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ షేక్ మహబూలి, తర్లుపాడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ హుస్సేన్‌లు, ఎంపిజె మార్కాపురం పట్టణ అధ్యక్షులు షేక్ నాగురు మీరావాలిలు కలిసి సంఘటన స్థలానికి చేరుకుని కోతకు గురైన రోడ్డును పరిశీలించి ప్రజలు పడుతున్న ఇక్కట్లను చూసి వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు పాత్రికేయులతో మాట్లాడుతూ తుఫాన్ పోయి ఇప్పటికి వారం 10 రోజులు కావస్తున్న సంబంధిత అధికారులైన ఆర్అండ్‌బి అధికారులు గాని, వెలుగొండ ప్రాజెక్టుకు సంబంధించిన అధికారులు గానీ పట్టించుకోకపోవడంతో ఈ పరిసర గ్రామాల ప్రజలు ఎక్కడ ప్రమాదాలు సంభవిస్తాయోనని వారు ప్రాణాలను అరచేతులలో పెట్టుకొని ప్రయాణించాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఈ రోడ్డు సమస్యను వెంటనే పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఇంకా ఆలస్యం జరిగిన యెడల అనేక మంది రైతు సోదరులు, వ్యవసాయ కూలీలు, వాహనదారులు, బాటసారులు అనేక ఇబ్బందులు ఎదుర్కోక తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామన్నారు. లేని పక్షంలో ఈ పరిసర ప్రాంత ప్రజలను కూడగట్టుకుని సంబంధిత కార్యాలయాల వద్ద ధర్నా చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# స్త్రీ నిధి రుణాలతో స్వయం ఉపాధి చేసుకోండి

### ఏజీఎం ఉదయ్ కుమార్



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 6)**

స్త్రీ నిధి రుణాలను తీసుకొని స్వయం ఉపాధి యూనిట్లను ఏర్పాటు చేసుకోవాలని స్త్రీ నిధి ఏజీఎం ఉదయ్ కుమార్ కోరారు. పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో గల డ్వాక్రా బజార్ లో మండల డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బంది, వివో ఏ లో సమీక్షా సమావేశం ఏపిఎం పిచ్చయ్య గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏజీఎం ఉదయ్ కుమార్, డిపిఎం దానం లు హాజరై సీసీలు, వివో ఏ లతో కలిసి స్త్రీ నిధి రుణ మంజూరు వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏజిఎం మాట్లాడుతూ మార్కాపురం మండలానికి 10 కోట్ల రూపాయలు స్త్రీ నిధి రుణాలను స్వయం సహాయక సంఘాల మహిళలకు మంజూరు చేసేందుకు తాము సిద్ధమైనట్లు తెలిపారు. స్త్రీ నిధి రుణ నగదు మహిళలు ఆర్థిక అభివృద్ధి సాధించాలని కోరారు. మండలంలో ఏ గ్రేడ్ గ్రామ సంఘానికి కోటి రూపాయలు, బి గ్రేడ్ గ్రామ సంఘానికి 90 లక్షల రూపాయలు, సీ గ్రేడ్ గ్రామ సంఘానికి ఎనభై లక్షలు, డి గ్రేడ్ గ్రామ సంఘానికి 70 లక్షల రూపాయలు రుణాలను మంజూరు చేసేందుకు ప్రాజెక్టు అనుమతించిందని తెలిపారు. ఈ రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమం పై అవగాహన**

స్వయం సహాయక సంఘాల మహిళల నగదు నిల్వ, అప్పు సమాచారం తెలియాలంటే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంపై అవగాహన కల్పించుకోవాలని సిఆర్పి సరళ తెలిపారు. పొదుపు గ్రూపులలో ఉండే మహిళలు వారి గ్రూపులలో వారి అప్పు ఎంత, వారు ప్రతి నెల దాచుకుంటున్న పొదుపు నగదు ఎంత అనే వివరాలను ఈ యాప్ ద్వారా వారికి వారి ఫోన్ లలో మాటల రూపంలో తెలియజేస్తుందని తెలిపారు. దీంతో గ్రూపు సభ్యురాలి కి ఆ గ్రూపు ఆర్థిక లావాదేవీలపై విశ్వాసం పెరుగుతుందని తెలిపారు. మన డబ్బులు మన లెక్కల యాప్ ద్వారా స్వయం సహాయక సంఘాలలో భవిష్యత్తులో ఆర్థిక లావాదేవీలలో పొరపాట్లు జరగకుండా ఉంటాయని తెలిపారు. పొదుపు సంఘంలో ఉన్న సభ్యురాలు తన సమస్యను ఫోన్ లో తమ వాయిస్ రికార్డింగ్ తో సెర్ప్ ఉన్నతాధికారులకు తెలియజేసే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్సి నాగభూషణం, సీసీలు నాగయ్య, మనో కుమారి, వెంకటేశ్వర్లు, గోపాల్ రెడ్డి, అకౌంటెంట్ నాగమణి, వివో ఏలు పాల్గొన్నారు.

# మంత్రి నారా లోకేష్‌కు ఒంగోలులో ఘన స్వాగతం

### తరలివచ్చిన టిడిపి నాయకులు, కార్యకర్తలు







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 6)**

రాష్ట్ర మానవ వనరులు, ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ కు ఒంగోలు నియోజకవర్గ ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి నియోజకవర్గం దగదర్తిలో రాష్ట్ర ఆగ్రోస్ కార్పోరేషన్ చైర్మన్ దివంగత మాలేపాటి సుబ్బానాయుడుకు నివాళి అర్పించేందుకు మంత్రి నారా లోకేష్ విజయవాడ నుంచి గురువారం ఉదయం బయలుదేరారు. మార్గమధ్యలో ఒంగోలు బృందావన్ కళ్యాణ మండపం బైపాస్ వద్దకు చేరుకున్న మంత్రి నారా లోకేష్ కి టిడిపి నాయకులు, కార్యకర్తలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. మంత్రి నారాలోకేష్ కరచాలనం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పోటీపడ్డారు. మంత్రి నారా లోకేష్ పార్టీ నేతలందరికి అభివాదం చేశారు. మంత్రి నారా లోకేష్ ని కలిసిన వారిలో పీడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ కామేపల్లి సీతారామయ్య, కమ్మవారి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మండవ మురళీకృష్ణ టిడిపి నాయకులు కొఠారి నాగేశ్వరరావు, కామేపల్లి శ్రీనివాసరావు, గడ్డం ఆదినారాయణ, పాలపర్తి లక్ష్మీనారాయణ, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, దాయినేని ధర్మ, టిడిపి మహిళా నాయకురాళ్ళు కె. కుసుమ కుమారి, రావుల పద్మజ, ఉప్పలపాటి నాగేంద్రం, షేక్ ఆరిఫా, షేక్ అజీమున్నీసా, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com